ఈవారం గ్రహఫలం

24-5-1964 మొదలు 30-5-1964 వరకు

గ్రహస్థితి

మేషంలో బుధ, గురు, శుక్రులు, వృషభంలో రవి, మిథునంలో శుక్ర-రాహువులు, ధనుస్సులో కేతువు, కుంభంలో శని, తుల వృశ్చిక ధనుర్మకరాలలో చంద్రుడు.

మేషం

(అశ్వని, భరణి కృత్తిక 1)

మీకు ఎదురులేకుండా పనులు జరుగడానికి గ్రహబలం అనుకూలంగా ఉంది. గత మూడువారాలకంటె శ్రమ అధికంగా కనపడుతుంది. ఏ విషయంలోనైనా వ్యవహరించేటప్పుడు నిర్మొహమాటంగా మాట్లాడతారు. అందరికీ మీ యందు ఒక విధమైన గౌరవ భావం ఏర్పడుతుంది. దూర ప్రయాణాలోచనలు చేస్తారు. పిల్లలవల్ల ఆనందం కలుగుతుంది. కోర్టు కచ్చేరీ పనులు జయప్రదంగా సాగుతాయి. పుణ్య కార్యాసక్తి పెరుగుతుంది. గురువులవంటి పెద్దలను కలుసుకుంటారు. వార ప్రారంభంలో బిందులలోను, సన్నాహాలలోను పాల్గొంటారు. స్వల్పలాభాలు తగులుకుండా జాగ్రత్తపడండి. మీ ఖర్చులకు తలవని తలంపుగా డబ్బు సమకూరుతుంది. విద్యార్థులకు విజయం పొందే సూచనలు కన్పించును. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహంగా నడుస్తాయి.

వృషభం

(కృత్తిక 2, 3, 4 రోహిణి మృగశిర 1, 2)

వాగ్దాటితో పనులు చక్కచేసుకుంటారు. అవసరమైనప్పుడు ఎదుటివారిని నిందాస్పదంగా మాట్లాడుతారు అందువల్ల కొందరితో విరోధాలువచ్చును. మిమ్ములనుగురించి ఎవరు ఏమనుకున్నా మీకార్యజయమే ప్రాధాన్యంగా సృష్టిలో ఉంచుకుంటారు. ఆదాయం పెరగడానికి మాతన మార్గాలు ఆలోచిస్తారు అటువంటి దురాశతో ఒకప్పుడుచేతిలో ఉన్నదిపోయి నష్టాలు కలుగవచ్చు మీ తొందరపాటువల్ల కుటుంబంలో కలతలు కల్గుతూ ఉంటాయి. కొన్నికార్యముల నిమిత్తం అల్పులకు చనువు ఇస్తారు. చివరికి వారే మీకు శత్రువులవుతారు. స్థిరాస్తివల్ల కొంత మేలు కలుగుతుంది. సాధ్యమైనంతవరకు తగ్గాయిదాలకు దిగకుండా జాగ్రత్తపడండి. ఉద్యోగంలో స్థిరత్వమేర్పడుతుంది వ్యాపారంలో నిర్లక్ష్యం అవసరం.

మిథునం

(మృగశిర 3, 4, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3)

ఎదుటివారి మనసు కనిపెట్టి, వ్యవహారం చెడకుండా సర్దుబాటు చేసుకుంటారు. అందుకు అప్పుల తోడ్పాటు ఉంటుంది కోర్టు వివాదాలలో అనుకూలత ఉంటుంది. దైవచింతన పెరుగుతుంది సాధ్యమైనంతవరకు ఏకాంత వాస కోరుతారు. అందుకు కారణం ఎవరితో మాట్లాడితే ఏమి తగువు వస్తుందోననే భయమే. స్థిరాస్తికి సంబంధించిన లావాదేవీలు లాభించును ఇంజనీరింగుకు సంబంధమైనవిద్యాప్రయత్నాలు చేస్తారు. తలవని తలంపుగా దూరబంధువుల రాక సంతోషం కల్గించును. ఆడపిల్లలను గురించిన ఆలోచనలు మనసులో మెదులుతూ ఉంటాయి. ఆదాయం తృప్తిగాఉంటుంది. ప్రయాణాలు చేస్తారు వృత్తి వ్యాపారాలు లోగడకంటె మెరుగుగా ఉంటాయి. ఉద్యోగంలో ఉత్సాహముంటుంది.

కర్కాటకం

(పునర్వసు 4, పుష్యమి ఆశ్లేష)

సాహసించి ప్రతిపనిలో ముందడుగు వేస్తారు అందుకు తగినట్లుకాలంకూడా మీకు అనుకూలంగా ఉంది అందరిని కూడ కట్టుకొని గౌరవంపొందుతారు. డబ్బురాబడి ఇబ్బందులుండవు అడ్డంలేకుండా ఖర్చులు చేస్తారు. యంత్రములు వాహనముల లావాదేవీలులాభించును స్పెక్యులేషన్‌లో లాభించును. మాతన వ్యక్తుల పరిచయం లభిస్తుంది సౌకర్యాలను పెంచుతారు పాడి పంటలు తృప్తిగా ఉండును. మొహమాటాలకు పోయి బాధ్యతలు పైన పెట్టుకుంటారు మీకు కావలసినది నలుగురు మిమ్ములను పెద్దగా తలవడమే సాహిత్యరంగంలో అభివృద్ధి సాధిస్తారు మాతన కాంట్రాక్టులు సంపాదిస్తారు. ఉద్యోగ ప్రయత్నాలకుఅధికారులను కలుసుకుంటారు వ్యాపారం పెంపుదలకు గవర్నమెంటు సహాయం కొరకు ప్రయత్నిస్తారు

సింహం

(మఘ, పుబ్బ ఉత్తర 1)

మీ ఆలోచనలకు పట్టుదల కూడా తోడ్పడుతుంది పనిలో దిగితే దానిని పూర్తిచేసేవరకు విశ్రాంతి తీసుకోరు. గృహములు, భూములు అభివృద్ధి చేయడం. నూతనంగా సంపాదించడం యందు కృషి చేస్తారు. మీ కార్యాచరణకు అధికారులవల్ల కావలసిన ప్రోత్సాహం లభించును గౌరవం కొరకు ఒక రూపాయి ఖర్చు చేసే చోట వది చేస్తారు మీకు కావలసింది మీరు గొప్పవారని అనిపించుకోవడమే. విందులు, వినోదాలలో పాల్గొంటారు. వైద్య కళాశాలా ప్రవేశమునకు ఇప్పటి నుంచి ఎవరిని కట్టుకుంటే పనులుజరుగుతాయో ఆలోచిస్తారు నూతన పరిచయాలు చేస్తారు. కొందరికి సంతాన ప్రాప్తి కల్గు సూచనలున్నవి పైకి కనిపించకుండా బుణాలు చేస్తారు శుభకార్యసన్నాహాలు జరుగుతాయి వృత్తి వ్యాపారాల అభివృద్ధికి కావలసిన [illegible] పాడిపశువులు ఉద్యోగం సంతోషకరమైనదిగా ఉంది.

కన్య

(ఉత్తర 2, 3, 4 హస్త, చిత్త 1, 2)

పరిస్థితులు అన్ని విధాలా మెరుగుపడతాయి కాని ఎవరిని నమ్మలేరు మీ శక్తి మీకే తెలియదు చేయవలసిన పనులు కొన్నింటిని సమయానికి చేయరు మీకు సంబంధం లేని పనులు కొన్ని చేస్తారు మీ ఆప్తులలో ఒకరు మీకు సహాయం చేస్తారు బుధవారం వచ్చే జాబులు వార్తలు కొంత ఉత్సాహాన్ని చురుకుతనాన్ని పెంచుతాయి. కుటుంబ విషయాలలో కారణం లేని తగవులు తెచ్చి పెడతారు దాని వల్ల మీకు శాంతి లేకపోవడంతో పాటు మిగతా వారికికూడా విసుగు కల్గిస్తారు. స్థిరాస్తి రావలసినడబ్బు చేతికందుతుంది పెట్టుబడులకు స్పెక్యులేషన్‌కు విరివిగా ఖర్చు చేస్తారు మిమ్ములను గురించి ఎవరు ఏమనుకున్నా పట్టించుకోరు. వృత్తి వ్యాపారాలలో చెప్పుకోతగినంత శ్రద్ధ ఉండదు ఉద్యోగంలో మాటరాకుండా చూచుకోండి.

తుల

(చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

కొన్ని కారణాలవల్ల మీరు ఊహించని అధికారాలు చేతికందుతాయి ఈ మార్పు నలుగురితోపాటు మీకు కూడా ఆశ్చర్యాన్ని కల్గిస్తుంది. మాట చెలామణి అవుతుంది రాజకీయాలలో గౌరవం పొందుతారు. ఇతరులకు సలహాలివ్వడం, చేతనైన మాటసహాయం చేయడం మీ చర్యలలో భాగం. అందరి క్షేమం కోసం పాటు పడతారు. కోర్టు కచ్చేరి వ్యవహారాలు రాజీగా పరిష్కారమవుతాయి. అనుకోకుండా పెద్ద మొత్తం చేతికందుతుంది. బంధుమిత్రులకు ధన సహాయం చేస్తారు. దూరదేశం నుంచి మీ కొరకు ప్రత్యేకంగా ఒకమనిషి కొన్ని శుభ వందేశాలు తెస్తాడు. దానితో కొంత కాలంగా ఉన్న అనుమానాలు తొలగిపోతాయి. మీ అభివృద్ధి చూచి ఓర్వలేనివారు ఒకరిద్దరుంటారు ఉద్యోగవ్యాపారాలు మెరుగుగా ఉంటాయి.

వృశ్చికం

(విశాఖ 4 అనూరాధ, జ్యేష్ఠ)

మీకు ఎదురు తిరిగిన మనుష్యులు, అనుమానపడుతున్న వ్యవహారాలు దారికి వస్తాయి ఒక ముఖ్య విషయం పరిష్కారంకావడంతో మీ పురోభివృద్ధి మార్గం సాఫీ అవుతుంది. దాని తో ధైర్యం, ఉత్సాహం కల్గుతుంది. క్రొత్త ప్రయత్నాలకు అవకాశాలున్నించును. సంఘంలోమర్యాద పెరుగుతుంది దేవతా కార్యాలలో లోగడఉన్న అపనమ్మకాలు పోయి నిజమైనవిశ్వాసం కుదురుతుంది రావలసినబాకీలు వసూలు పర్చి ఖర్చులను సర్దుకుంటారు బంధుమిత్రుల రాకపోకలు ఎక్కువగా ఉంటాయి. కాంట్రాక్టు పనులు సంపాదిస్తారు. అధికారులవల్ల కావలసిన పనులు అనుకూలంగా పూర్తి అవుతాయి. వ్యవసాయ ప్రయత్నాలు, ఫలవృద్ధి చేస్తారు. విద్యా వ్యాసంగాలలో శ్రద్ధ పెరుగుతుంది వృత్తి వ్యాపారాలలో చిత్రమైన మార్పులు కనిపించును. ఉద్యోగంలో మాట దక్కుతుంది.

ధనుస్సు

(మూల పూర్వాషాఢ ఉత్తరాషాఢ 1)

మీ దైవనిందన కార్యక్రమాలు చక్కగా నడిచిపోతాయి. అందరితో మంచిగాఉండాలని చనువుగా ఉంటారు. అది అదనుగా తీసుకొని కొందరు మిమ్ములను వారి పనులకు ఉపయోగించుకొనుటకు ప్రయత్నిస్తారు అందువల్ల ఎవరికో అప్పులివ్వటంగాని, హామీ లుండడం కాని పెట్టుకోకండి. కుటుంబంలో చిన్న చిన్న కలహాలు వచ్చే అవకాశాలున్నవి వాటిలో మీరు కలగచేసుకోకుండా ఉండడం మంచిది. ఖర్చులు తగ్గించడానికి కృషి చేసినా పెరుగుడు సాహిత్యరంగంలో అభివృద్ధి సాధించకల్గుతారు. సోమవారం అనుకూల జాబులందుతాయి. నూతన పరిచయాలు చేస్తారు. ప్రయాణాలు చేస్తారు. పిల్చవల్ల ఆస్తి పాస్తుల విషయాలను గురించి ఆలోచిస్తారు. వృత్తి వ్యాపారంలో సామాన్యంగా అనుకూలించును ఉద్యోగంలో గౌరవంగా కాలక్షేపం చేస్తారు.

మకరం

(ఉత్తరాషాఢ 2, 3, 4, శ్రవణం, ధనిష్ఠ 1, 2)

మర్యాద మన్ననలు జాగుంటాయి. అందరి పొగడ్తలు పొందుతారు ఇతరులతో ప్రసంగించేటప్పుడు తొందరపాటు పడకుండా జాగ్రత్తగా ఉండడం అవసరం. అనవసరపు కలహాలు వచ్చే మాచనలున్నవి. అప్పుడప్పుడు ఆరోగ్యంలో వచ్చే మార్పులవల్ల కొంత ఉత్సాహం తగ్గడానికి కారణమవుతుంది పిల్లల విద్యాభివృద్ధిని గురించి ఆలోచనలు చేస్తారు వ్యవసాయపు పనులు చురుకుగా సాగుతాయి. పశువులు కొంటారు బందువులరాక వల్లఆనందం కల్గుతుంది. వివాదాలు సాధ్యమైనంత వరకు రాజీగా పరిష్కరించు కొనే ప్రయత్నాలు చేయండి. ఖర్చులు పెరుగుతాయి అవసరాలకు మీకు రావలసినడబ్బుఅందదు వారాంతమందుభార్య ఆరోగ్యం తృప్తిగా ఉండదు. భాగస్తులతోను. దాయాదులతోను అభిప్రాయ భేదాలు కల్గును వృత్తి వ్యాపారాలు మామూలుగా ఉంటాయి. ఉద్యోగంలో విసుగుదల కల్గుతుంది.

కుంభం

(ధనిష్ఠ 3, 4 శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

మీరు ప్రతి విషయాన్ని దూరదృష్టితో ఆలోచించాలి. మిమ్మల్ని నమ్మించి అనవసరపు వ్యవహారాలలో దింపి పేడుక చూచే వారుంటారు. కొంచెం మెత్తపడి సందిస్తే చిక్కులలో ఇరుక్కోవలసి ఉంటుంది తరువాత మీకు సహాయం చేసేవారెవరూ ఉండరు. స్వంత పనులు కూడా జాగ్రత్తగాజరిపించాలి. స్థిరాస్తికి సంబంధించిన వ్యవహారాలు మెరుగు పడతాయి. పశువులు అమ్మడం కొనడంలాభిస్తుంది. ఆదాయం ఏదో విధంగా చేతికందుతుంది. కంపెనీ వాటాలలోను ఇతర దీర్ఘకాలపు పెట్టుబడులకు డబ్బు ఖర్చు చేస్తారు సంఘ కార్యాలలో ఆసక్తి పెరుగుతుంది పేరు ప్రతిష్టలు సంపాదిస్తారు కొందరు మీ తప్పులు కనిపెట్టి కించపరచాలని ఆలోచనలు చేస్తారు. వృత్తి వ్యాపారాలు తృప్తిగా సాగుతాయి కాని అధికారులను ఒక కంట కనిపెడుతూ ఉండండి. ఉద్యోగులో బాధ్యతలు పెరుతాయి

మీనం

(పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర రేవతి)

మీకు వచ్చే అవకాశాలు జీవితంలో నూతన మార్గాలుఅనుపరించడానికిదారి చూపుతాయి, శ్రమపడి కొంతఅభివృద్ధి సాధించ కల్గుతారు. మీ నిజాయితీని, నీతి నియమాలను అందరు మెచ్చుకుంటారు వ్యవసాయాభివృద్ధికి మనుష్యులను ఏర్పాటు చేస్తారు. యంత్రములు ఫ్యాక్టరీల వల్ల లాభపడతారు. అధికారులసహకారముంటుంది. కాంట్రాక్టులు పొందడానికి గ్రహబలం బాగుంది పుణ్య శుభ కార్యాలను గురించిన ప్రయత్నాలు కలసి వస్తాయి. శత్రువులుండరు. వ్యవహారాలలో అనుకూలత లుంటాయి. పిల్లల విద్యా ఫలితాలు రహస్యంగా తెలుసుకుంటారు. ట్రాక్టులకు సంబంధించిన లెక్క పనులు పూర్తి అవుతాయి. గురువారం శుభవార్తలు విని రారు వృత్తివ్యాపారాలు అభివృద్ధిగాఉంటాయి. ఉద్యోగంలో ధనలాభ సూచనలున్నవి.

మీ ప్రశ్న

మా దైవజ్ఞులను మీ భవిష్యత్తు గురించిన ఒక ప్రశ్నకు జవాబుయిచ్చుటకు ఏర్పాటు చేసినాము. ఈ క్రింది వివరములతో ఈ కూపను పంపినంతట జవాబుకు ఎదురు చూడవచ్చును

పూర్తి పేరు	....	....	....	....	....
ప్రశ్న	....	....	....	....	....
పుట్టిన స్థలము పేరు	....	....	....	....	....
సమయము	....	....	....	....	....
పుట్టిన తేదీ	....	....	....	....	....
విలాసము	....	....	....	....	....

ప్రజారోగ్య కార్యక్రమాల నిర్వహణకు నర్సులు

భారత దేశంలో ప్రజారోగ్య కార్యక్రమాల నిర్వహణకు నర్సుల నియామకం కొత్తగా జరిగింది గ్రామ పాంతాలలో ప్రజారోగ్యశాఖ కార్యక్రమాలను అమలు పరచటంలో నర్సు ప్రముఖపాత్ర వహిస్తుంది ఆసుపత్రులలోని నర్సులవలె రోగికి నడక వక్కన నిలబడి సేవచేయటమే ఈమె ప్రధాన విధి కాదు; ఆరోగ్య శాఖలో ప్రధాన రంగాలు చాలా వాటిలో ఈమె కృషి చేస్తుంది. సంఘంలో తాను సేవచేసే విభాగంలో ఆరోగ్య విద్యాబోధన ద్వారా వ్యక్తులలోనూ. కుటుంబాలలోనూ స్వయం సహాయ దృక్పథాన్ని పెంపొందించటం ఆరోగ్యాన్నిఅభివృద్ధి పరచుకోటానికి వారికి సహాయ పడటం యిదే ఈమెనిర్వహించే కృషిసారాంశం ప్రసూతి, శిశు ఆరోగ్యంవంటి ప్రత్యేక రంగాలలో నిత్యము నిర్వహించే కార్యకలాపాలకుతోడు ఈమె శిశుసంక్షేమం, కుటుంబ నియంత్రణం. అంటువ్యాధుల

(మిగతా 6 వ పేజీలో)

స్కెచ్: భయపడిన దేవతలు

విశాఖపట్నం నాటకంలో వియోగం తొలకూతవాలాంటి హీరోమాదిరి నేను ఉద్యోగ వియోగంతో ఏడో ఆలోచిస్తూ నా దారిన నేను వెళ్తుంటే మీ తుదు రంగారావు వెనుకనుండి చప్పట్లుకొడుతూ "మిత్రమా! అని కేక వేశాడు నేనతనికోసం వెనుకకు తిరిగి నిలబడ్డాను. అదు ఆదుర్దాతో నమిపించి నాలో కరచాలనంచేసి 'ఓరేయ్ నీవు కనిపించి వింతలూ విశేషాలూ విని పించి చాలారోజులయిందిరా కనీసం నీ అన్వేషణలోని కొన్ని విశేషాంశాలైనా వినిపించరా కొంత కాలక్షేపమైనా జరుగుతుంది " అన్నాడు

నేను అప్పుడు ఏంచెప్పాలో తెలియక ముక్తసరిగా "వింతలూ. విశేషాలంటూ ఏమున్నైరా? వితండ వాదాలతో ఎడతెగని సమస్యలు కొన్ని ఎప్పటికప్పుడు ఎట్టి చర్యలు తీసుకోకున్నా విడిపడని సమస్యలు కొన్ని వున్నాయ్ వాటన్నిటిని విసాలనే కుతూహలము నీకువున్నా అవన్నీ చెప్పటానికి నాకు తీరుబడిఎక్కడిదన్నాను "సరేలే నీపుతికితోకూర్చోని ఓపికతో చెప్పినా, వినటానికి నాకు మాత్రం సమయం దొరుకవద్దా" అని పెట్టుసరిగా అన్నాడు.

'అయితే ఇప్పుడా గొడవదేనికిలేరా వేరే విషయా లేమైనావుంటే చెప్పమని' అడిగాను. "ఓరేయ్! నేను చెప్పాల్సిన విశేషాలేమీ లేవుకాని కనీసం వింతలు లేకపోతేమానె మనదేశ పరిస్థితి గురించైనా కొన్ని విషయాలుచెప్పు కాని క్లుప్తంగా చెప్పాలిసుమా!" అని రాగం తీసి అడిగాడు సరేనినమని ఆకాశవాణి టైల్‌లో తీసిగా "ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని రాజకీయ నాయకులంతా సందేశాలిస్తుంటే వాటికి వ్యతిరేకంగా ప్రజలలో సందేహాలెక్కువౌతున్నవని చెప్పగానే వాడు "ఓరేయ్! నీవు విశేషాలు వినిపిస్తున్నావా లేక వాతావరణం చెప్తున్నావా" అని నోరు తెరచాడు

"నేను ఎవరికీ వాతావరణంచెడడంలేదు. ఉన్న విషయాన్నేదో టూకీగా నాలుగు మాటలలో క్లుప్తంగా వివరించా" నన్నాను. నీవుచెప్పింది కొంచమయినా దాని అర్థం చాలా ఘాటుగా ఉందన్నాడు అవును నీవన్నమాట కూడ నిజమేమరి ప్రతి అరాజకపు రాజకీయ వ్యక్తీ ఏ కక్ష్యలోనైనా కుడికోసమే కృషి జేస్తూ దేశభక్తుల మహాత్యాగిగా పేరుపొందాలని ప్రాకులాడుతాడు అది అన్యాయమని ఎవరైనా పోరుపెడితే తుర్రుమని తోకముడుచుకొని పోయి చిర్రుబుర్రులాడుతూ తనను ఎదిరించిన వ్యక్తిని ఏదోవిధంగా ఎక్కడైనా ఇరికించి నిందమోపి వెక్కిరించి లొంగతీసి కోవాలని ప్రయత్నిస్తాడనే ప్రస్తుత సత్యాన్ని ఎవరైనా అంగీకరిస్తారన్నాను.

"సరేలేవోయ్.... ఏమో పెద్ద కబుర్లు చెప్పొచ్చావ్. ఎక్కడచూచినా అన్యాయం, అవినీతి ఎక్కువై పోయిందనే విషయం అందరికి తెలిసిందేగా. ఇంకా దాన్నిగురించే మనం మననం చేస్తూకూర్చుంటే ప్రయోజన మేముంటుం"దన్నాడు. "నీ మాదిరి అందరూ చేతులు ముందర పెట్టుకొని కూర్చుంటే దేశమేవిధంగా బాగుపడుతుందన్నాను. నీవు చెప్పిందికూడ నిజమే. కాని దేశం కోసం ఏదోవిధంగా పాటుపడే వాళ్ళెవరైనా నీకు తెలిస్తే కొంచెం వారినిగురించి సెలవియ్యం"డన్నాడు.

"అలా అన్నావ్ బాగుంది. పూర్తిగా దేశంకోసమే తమ సర్వస్వాన్ని అర్పించకపోయినా, కనీసం కొంతవరకైనా పరిస్థితులను బాగు చేద్దామనుకునే వాళ్ళున్నారు మధ్యమధ్యి చొప్పదంటు ప్రశ్నలు వెయ్యకవిను. అసలు ఈ విధంగా మనదేశంలో అన్యాయమూ, అవినీతి ప్రబలటానికి బలవత్తరమైన కారణమేమిటా? అని ఇంద్ర విద్యామంత్రిగారైన శ్రీ చాగ్లాగారు కలలో వాకులాలేచి దుర్మతితో దేశంలో నలుమూలలాచూశారు. వారికిఎక్కడాఏమీ కనిపించలేదు మరోసారి మళ్ళీ పరిశీలనా దృష్టితో చూశారు. చివరకు హిమాద్రిమీద ఒకచోట మాత్రం ఎడాపెడా సుఖాలతోవున్న రెండు మేలి ముసుగులు కనిపించినవి. అందులో ఒక ముసుగు తెల్లగా స్పష్టంగా గోచరమయింది. రెండవముసుగు నీలంగా మసకగా కనిపించింది. అప్పుడు మంత్రిగారు ఎవరు మీరని గట్టిగా కేకవేశారు. కాని ఆ మేలిముసుగులనుండి ఏజవాబూ రాలేదు. వెంటనే ఆయన కోపంతో రెచ్చిపోయి 'ముసుగుబేసుకు కూర్చొని మాట్లాడనంతమాత్రాన మిమ్మల్ని వదిలేది లేదు. ఎక్కువే తిన్నైనా మీ అసలు రూపమేమిటో తెలుసుకుంటాను అని గర్జించారు. వెంటనే తెల్లనిముసుగు మెల్లగా గొంతు సవరించుకొని, 'ఈనాటికైనా మమ్మల్ని ఎక్కువతిని మాపన కనిపెడతానంటూ నివైనా ఒకదిపు బయటికి వచ్చావ్. చాలా సంతోషం. చేతనయితే మమ్మల్ని మీలో ఇముడ్చుకొని మమ్మల్ని వృద్ధిపొందేటట్లు చేసి మీరు వృద్ధిలోకివచ్చి, ఈ హిమాలయాద్రి పరిధ్యాన్తుండి సమస్త భారత భూభాగంలో ఏ భాగం గురించైనా ఏ విధేయుడి పేరిటకుండా చూసుకొనే పూచీ తీసుకొని పొరుబంచరిపేత పని చేయించదన్నది. మళ్ళీ మంత్రిగారు-మండిపడుతూ. అసలు మీరెవరో చెప్పకుండ ఉపోద్ఘాతంతో సరిబుచ్చుతున్నా రేమన్నారు. ఓహో అల్లానా! మీ ఇష్టమొచ్చినట్టు మీరు మాట్లాడటమే కాని, ఉప్పులనికూడ తినడానికి ఉపోద్ఘాతం లేని కథ చదవటానికి రుచించదనే విషయంకూడ మీకు తెలియదా! అయ్యో! పాపం అని ఆ తెల్లని మేలి ముసుగుసొచ్చుకుంది తరువాత మంత్రిగారికి ఆ రెండు మేలిముసుగులకు ఈ విధంగా ఎడతెగని సంభాషణ జరిగింది

మంత్రి (కోపంతో): మీరెవరు

తెల్లని ముసుగు (ఉదాసీనంగా): మేము తల్లి లేని పిల్లలం.

మంత్రి: మీ తల్లి ఎవరు?

తె ము: బ్యాయదేవత అనిచెప్పుకుంటుంటే విన్నాముగాని, ఎక్కడాచూసిన గుర్తు లేదు.

మంత్రి: మీకు తండ్రిగారు కూడ లేరా?

తె ము: లేరేం. వున్నారు. కాని ఎర్రోచిక్కులతో నానా బాధలు పడుతున్నారు కొంచెంసమయం దొరికినా మమ్మల్ని ఏదోవిధంగా వృద్ధిలోకి తీసుకొని రావాలని ప్రయత్నం చేస్తుంటారు.

మంత్రి: వారిపేరు?

తె ము: గౌరవనీయుల దృష్ట్యా వారికి గురువుగారనే పేరొక్కటేపుంది ప్రస్తుత భిన్న పరిస్థితులను బట్టి వారికి ప్రొఫెసరని ఆచార్లగారనీ ఉపాధ్యాయుడనే పేర్లుగాక బ్రతుకులేని బడిపంతులని కూడ పేరుంది.

మంత్రి: ఓహో: అదాసంగతి; నీ ప్రక్కనఉన్న ఆనల్లని ముసుగులోనుండి ఏశబ్దమూ రావడంలేదేం?

తె ము: దానిచెప్పుడు నామీద కోపమే?

మంత్రి: ఎందుకు?

తె. ము ఎందుకంటేమంచిచెప్పను. నేనెప్పుడూనాస్వార్థమే నేనుచూసుకుంటానాట. నేను ఏమన్నా నలుగురికీ ఉపయోగపడేట్లు చేసేటట్లయితే తానే తనకు తెలియకుండగ నాలోకలిసి వృద్ధిలో కొచ్చి చివరకు తనదే పైచేయనిపించు

'వేదాంతి'

కోవాలనేకోరిక ఉందిట. ఆకోరిక తీరలేదనే ఈ చువ్వనాతికి నామీద కోపం

నల్లని ముసుగు: నా కోరికలో తప్పేమైనావుందా?

తె ము: నాలోమాత్రం తప్పుఉందని ఎవరంటారు. నన్ను తమ స్వార్థంకోసం ఉపయోగించుకుంటే వాళ్ళదే తప్పు. దానికి నేనేం చేసేది.

మంత్రి: మీ కొట్లాటలుఆపి అసలుమీరెవరో సూటిగా చెప్పండి.

నము చెబితే తలగిల్లి మొలేస్తాడు జాలోలు.

తె ము: వాడు చేతవాదని మోరపైకెత్తుతాడు.

మంత్రి: ఆపండి! అదిక ప్రసంగం ఎక్కడా స్థలం దొరుకనట్లు ఈ మధ్య కొండ మీద కూర్చున్నారేం?

తె ము: "పాడిందేపాడరా పాచిపండ్ల దానరా" అని ఎన్నిసార్లు చెప్పాలయ్యా. నీతో యింతకుముందే చెప్పాగా నేను ఉన్నచోటునల్లా తాను తప్పని సరిగా ఉండతీరాలంటుందనీ కాని మనం తల్లి లేని పిల్లలం. ఎవరికీ ఎక్కడ వీలయితే అక్కడనే ఉండాలోదామని చెప్పాను. నసేమిరా అంటుంది. కనీసం మాతండ్రిగారైనా మమ్మల్ని సముదాయించి మా స్నేహాన్ని వృద్ధిపరచే పరిస్థితితో లేకాయె అదుకే మాకీగతి పట్టింది.

మంత్రి: అన్నట్లు అడగటమే మరచాను! మీనాండ్రిగారి కేమయింది?

తె.ము: ఏం కాకూడదో అదే అయింది. ఈమధ్య ప్రభుత్వం వారు పూర్తిగా విద్యాసంస్థల నన్నిటినీ అల్లా పరిపత్తులక్రింద, ప్రయివేటు కమిటీల క్రింద ఉంచారు, వాటి వ్యవస్థాన్ని నిర్వహించే వాళ్ళలో చాలావరకు మమ్మల్ని గురించి కాని, మా అమ్మా నాన్న వాళ్ళగురించికాని ఏమీతెలియని వాళ్ళు తెలియ[illegible] తెలుసునకుకునేవాళ్ళు తక్కువమంది సూత్రంతెలిసీ తెలియనివాళ్ళు [illegible] కోలాహలంలో పాలన సాగిస్తున్నారు. అప్పుడు మా నాయనగారు ఒక ప్రయివేటు కమిటీ విద్యా సంస్థలో ఉపాధ్యాయుడుగా శ్రద్ధగా కృషిచేసి విద్యార్థులకు విద్యా బుద్ధులుచెప్పి మా భవిష్యత్తుకు భంగపాటు లేకుండా పాటుపడాలనే నిశ్చయంతో కార్యనిమగ్నులు కాగానే మేము నీకుఉద్యోగం యిప్పిస్తానంటుకు మా చుట్టూ తిరుగుతూ మారు నమస్కారంచేసి మా పెద్దతనాన్ని ఎందువల్ల గుర్తించలేదనే మిషతో కమిటీ వారు మా నాయనగారిని సతాయించారు లేనికొనే సంతకానికి యిచ్చే జీతానికి సంబంధం లేకుండా ఏడిపించారు. ఇదేమని అడిగితే ఉద్యోగం ఊడుతుందన్నారు, ఎండకాలపుటితమంతా స్కూలు బిల్డింగుకు చందా యిస్తేనే ఉద్యోగం ఉంటే ఉండవచ్చన్నారు, ఇక ఈ ఉద్యోగం లాభం లేదనుకొని ఒక జిల్లాపరిషత్తు స్కూలులో టీచరుగా చేరారు. అప్పటినుండి వారు ఎప్పటికప్పుడు ట్రాన్స్ఫర్ ఆర్డర్సులో బదిలీ అయి తిరుగుతిరిగి పేసారి ఒకచోట స్థిరంగా ఉండటంలేదు కావలసిన సిఫారసూ, పరిచయమూ జిల్లాపరిషత్తు పాలకులతో తనకులేదని గ్రహించి వాళ్ళచుట్టూ తిరుగుసూ, సంతర్పణాలు చెయ్యడం ఇతరత్రా తిరిగి పేట్టుడుకి పెట పెటలవుతుంది. అటువంటి పరిస్థితులలో వారు మా భవిష్యత్తు గురించి ఏం ఆలోచిస్తారు?

మంత్రి: అంటే ఏమిటో అర్థంకావడంలేదు?

తె.ము: నిజంగా అంతసులభంగా అర్థంకాదులే అయినా నీ వు అరికారంలో వున్నావు కాబట్టి ఏదో కొంత వరకైనా మాహాయనగారి బాధలు తొలగించి మాకు కొంత భవిష్యత్తు ఉండేటట్లు చేస్తావనే ఆశతోనైనా చెప్పక తప్పదు

మంత్రి: అదేమిటో సూటిగా అర్థమయ్యేటట్లుచెప్పు?

తె ము: చెబుతున్నాగదా. దేశం పాడి పంటలతో శోభాయమానంగా ఉండి కలవుకూటకాలు లేకుండా ఉండాలంటే దానికి చెన్నముగా కైతు. అట్లాగే తోటి మానవులను మానవులుగా గుర్తించే విజ్ఞానాన్ని, సంస్కారాన్ని కలుగజేసి దేశాన్ని బ్యాయతతో నడపగలిగిన దేశభక్తికి చెన్నముకు ఉపాధ్యాయుడు పిరిద్దరికెన్నువంగిచేలకు అంటుకుంటే దేశం ఎవరూ ఊహించలేని విపత్కర పరిస్థితిలో ఉంటుంది.

మంత్రి: ఇంతకూమీరెవరో చెప్పారు కారు?

తె ము చెప్పినా అర్థం చేసుకోలేకపోయావ్! ఇదిగో ఈ దేశంలో ఎవరైనా ఆత్మ స్థైర్యంతో దైవశక్తిని తెలిసికోలేక. పొందలేక దేవుడే లేడంటున్నారు అందువలన లేవు మా పరిస్థితి ఏ విధంగా వుంటుందోనని నా పేరు జ్ఞానదేవతని, దాని పేరు సంస్కార దేవత అని పేర్లు పెట్టుకొని. మీకుక్రమ ఇయ్యకుండా మా అంతటమేమే దేవతలలో కలిశాం. మీకు చేతనైతే కృషిచేసి ప్రజలందరిలో మాప్రతిపత్తిపెంచాలని చూడండి మీకూ కనపడాలనే ఈ మేలి ముసుగులతో కనిపించాం. ఇక మీదట ఈవిధంగా కనపడం

వెంటనే మంత్రిగారు కళ్ళు నులుముకొని చూశారు తరువాత వారికేమీ కనిపించలేదు. ఎవరుకనలేనికలను తానుకనగలిగి వాస్తవికతను తెలిసికొన్నందుకు నిట్టూర్పు విడిచి ఈ విద్యాసంస్థను ఏదో విధమైన స్థిరమైన పద్ధతిలో ఉండేటట్లు చేయాలని వారు ఉపన్యాసాలిస్తున్న మాట నీకు తెలిసిన విషయమేగా మిత్రవరా! అని ఆవులించాను నాకు తోడుగా రంగారావుకూడ ఆవులిస్తూ "ఎక్ దమ్మున యిదంతా ఏకరువు పెట్టి వామనన్నుకు చికాకు కలిగించావ్. కనీసం కాఫీలైనా తాగించి మానసికగ్లాని తొలగించు మి తోత్తమా! అని రాగంతీసి అడిగాడు ఉత్తమమిత్రమా! నన్ను నీవు కాఫీ అడుగకుండ నీవునాకు మంచినీళ్ళు తాగించినా తృప్తిగా వెళ్ళేవాడినని చెప్పాను.

"ఇదిగో నీవు ఇప్పుడు మాట్లాడిన దంతా న్యాయం గురించేగా అందుకనే నీకు మంచి నీళ్ళేనా కావాలా" అని అడుగలేకపోయానన్నాడు నవేమంచిది వెళ్తాన్నాను ఎక్కడికి వెళ్తుతున్నావని అడిగాడు రేపుఒకచోట ఇంటర్వ్యూ వుందన్నాను. అయితే నాకు పాత్రయిచ్చే అదృష్టం నీకు సట్టకపోతుందన్న మాట పోనిలే ఏది ఎట్లాతన్నా మళ్ళీ ఒకసారివచ్చి వెళ్ళమన్నాడు. అలాగే కలుస్తానని చెప్పి లాటరీలకోసం వెదుక్కుంటూవెళ్ళాను.

గురుత్వాకర్షణ శక్తి

(4వ పేజీ తరువాయి)

వలయాలలాంటివే దానిచుట్టూ కూడా వుండాలి.

గ్రహనౌకచుట్టూ ఒక వాతావరణం వుండాలి మన భూమిలాంటి గ్రహాలలాగనే అది ఎగరాలి. అంటే తనచుట్టూ వుండే వాతావరణంతో సహా అది రోదసిలో ప్రయాణించాలి. ఆ విధంగా అది ఎక్కువ వేగంతో రోదసిలో ప్రయాణించ గల్గి వుంటుంది భూమి సూర్యుని చుట్టూ సెకనుకు 30కిలో మీటర్ల వేగంతో తిరుగు